విషయము నంబరు: 31

రి.క.నం.106/85, ఎఫ్-1.

విషయము:- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం - ఎఫ్.ఎ.ఆర్. కవరేజి - ఎత్తు మరియు సెట్బు బేకు సంబంధించి మినహాయింపు గూర్చి.

- - - - - -

ఆంధ్రప్రదేశ్ పట్టణ ఏరియా అభివృద్ధి చట్టము 1975 నందు పొందు పరచబడిన సెక్షను 13 మరియు 14 నిబంధనల ప్రకారము ఆ ఏరియా నందు గల స్థలములను ఏవ్యక్తిగాని, లేక సంస్థగాని, నగరాభివృద్ధి సంస్థయొక్క లిఖిత పూర్వకమైన అనుమతిలేకుండా అభివృద్ధి చేయరాదు.

పై చట్టము నందుగల సెక్షను 56/4 ప్రకారము అభివృద్ధి చేయు అధికారము సెక్షను 13, 14 42 మరియు 44 వగైరాలో నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారికి డెలికేటు చేయ బడినది. పై సెక్షనులను అనుసరించి నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు బిల్డింగు అప్లికేషన్లు వగైరా నగరపాలక సంస్థ పరిధిలోనికి ఆమోదించ వచ్చును. కాబట్టి మినహాయింపులకు సంబంధించిన ఎఫ్.ఎ.ఆర్. కవరేజి, సెట్ బాంకు వగైరా మినహాయింపు ఆమోదము కొరకు నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారికి పంపవలసి ఉన్నది.

ఇంతకు ముందు అన్ని మినహాయింపులకు సంబంధించిన చిన్న అతిక్రమములలో సహా అన్ని మార్పులు నగరాభివృద్ధి సంస్థ ప్రభుత్వమువారి ఆమోదము కొరకు పంపటము జరిగినది. ఏదైనా ప్రభుత్వమువారు ఆమోదము ఆలస్యము అయిన యెడల అటువంటి చిన్న చిన్న మార్పుల వల్ల ధరఖాస్తుదారులు ఇబ్బందులను తొలగించుటకుగాను, నగరాభివృద్ధి సంస్థ తీర్మానం నం.730, తే 31-10-85 దీ నందు అటువంటి అధికారము 10 శాతము వరకు యీ క్రింద తెలుపబడిన కేటగిరి వరకూ మినహాయింపు యిచ్చుటకు తీర్మానింప బడినది.

1. మేక్సిమం విస్తీర్ణము గల ప్లాటు.
2. మేక్సిమమ్ ఎఫ్.ఎస్.ఐ.
3. మేక్సిమమ్ ప్లాటు కవరేజి.
4. మేక్సిమమ్ ప్లాటు ఫ్రంటేజు.
5. మేక్సిమమ్ ఎత్తు.
6. మేక్సిమం ఎఫ్.ఎ.ఆర్.

బిల్డింగు రూల్సు కు సంబంధించిన సెట్ బేక్ చెందిన మినహాయింపులను నగరాభివృద్ధి సంస్థ ఆ తీర్మానమునందు అనుమతి యిచ్చుటకు తీర్మానింప బడినది. ఆ తీర్మానము యొక్క నకలు యిందుతో జతపరచబడ నైనది.

పై తీర్మానమును పురస్కరించుకొని, ఎఫ్.ఎ.ఆర్.కవరేజి మరియు ఎత్తు యొక్క నిబంధనలను సడలించుటకు నగరాభివృద్ధి సంస్థకు అధికారము గలదు. మినహాయింపు 10 శాతము మించిగాని అంతకంటె ఎక్కువగాని ఉన్న ఎడల అటువంటి ప్రతిపాదనలను ప్రభుత్వం వారి ఆమోదము కొరకు పంపుటకు తీర్మానించ బడినది. 10 శాతము గాని అంతకన్నా తక్కువగాని ఉన్నయెడల పై తీర్మానం ప్రకారము నగరాభివృద్ధి సంస్థ ఆమోదము పొందవచ్చును.

...2వ పేజి.

తే 1-5-1987 దీన జరిగిన నగరాభివృద్ధి సంస్థ సమావేశమునందు అన్ని మినహాయింపు కేసులను ఆమోదము కొరకు లేదా శాంక్షను చేయుట కొరకు ప్రభుత్వము వారికి పంపుటకు అధ్యక్షులవారు ప్రతిపాదించిరి. కాని బోర్డు సభ్యులు అటువంటి ప్రతిపాదనఏమి యు లేకుండాగా బోర్డు ముందుంచిన మినహాయింపు కేసులను సమావేశము తిరస్కరించ వచ్చునని అభిప్రాయపడిరి.

రూలు 60 డ్రాఫ్టు డి.సి.ఆర్ ప్రకారము సంక్రమించిన అధికారముల ప్రకారము కొన్ని స్వల్ప మార్పులు చేస్తూ, రెగ్యులరైజు కేసులు తప్ప బిల్డింగు అప్లికేషన్లను నగరాభివృద్ధి సంస్థ తీర్మానము ప్రకారము సంస్థ సమావేశము ఆమోదించ వచ్చును. కాంపౌండింగు ఫీజులు, ఫైన్లు, మరియు డవలప్మెంటు చార్జీలు మొదలగునవి వసూలు చేయుట ద్వారా నగరాభివృద్ధి సంస్థకు తగిన ఆదాయము కూడా లభించ చున్నది.

పైన విశదీకరించిన విషయములను బట్టి మినహాయింపు యిచ్చు విషయములో తగిన నిర్ణయము తీసుకొనుటకుగాను యీ విషయము నగరాభివృద్ధి సంస్థ సమావేశమునకు సమర్పించడ మైనది.

- - - - -

31.

31. మార్గదర్శిక సూత్రములను అనుసరించవలసినదిగా తీర్మానించడమైనది.

[signature]

అధ్యక్షులు.